# Dr. K.K.R GOWTHAM [E.M] HIGHSCHOOL:: GUDIVADA

**Class : X** **Model Paper - 1** **Time :**

**Sub : TELUGU** **Marks : 70**

==================================================

**I. క్రింది ప్రశ్నలకు అడిగిన సమాధానాలు వ్రాయుము.** **8 × 1 = 8 M**

1. రుగ్మతను గుర్తిస్తే వైద్యం చేయడం సులభం (గీతగీసిన పదానికి అర్థం)
2. పతివ్రత – ( వ్యుత్పత్తి అర్థం)
3. అంబోధి లో కెరటాలు ఉన్నాయి.( పర్యాయపదాలు )
4. కాలం చాలా విలువైనది ( నానార్థాలు)
5. విజ్ఞానము విస్తరిస్తోంది ( వికృతి)
6. పురాణ వాఙ్మయం చూసి భయపడకు. చదివి అనందించు (అనునాసిక సంధి రూపాన్ని గుర్తించండి)
7. కనీసం మూడు నెలలు ఐనా చదివితే ఉత్తీర్ణులవ్వచ్చు ( గీతగీసిన పదానికి సమాసంపేరు)
8. బాగా చదివితే మంచి మార్కులు వస్తాయి. ( ఏ రకమైన వాక్యం)

**2.** అ) మానవా! నీ ప్రయత్నం మానవా? – ఏ అలంకారం **2 × 1 = 2 M**

అ) శ్లేష ఆ) ఉపమా ఇ) అర్థాంతరన్యాస ఈ) అతిశయోక్తి

ఆ) తొండము – ఏ గణం

3. **సొంతవాక్యాలు:-** **2 1 = 2 M**

1) ఆయత్తమవుట 2) సమయసందర్భాలు

**II. అనగాహన – ప్రతిస్పందన.** **5 M**

4. అ) అనలజ్యోతుల నీపతివ్రతలఁ బాపాచారులై డాయు భూ

జనులెల్లన్ నిజసంపదల్ దొఱఁగి యస్తధ్వస్తులైపోరె? వి

త్తనమే నిల్చునె? మున్నెఱుంగమె పులస్త్య బ్రహ్మసంతాన ? మో

జననీ ! హైందవ భూమి నీపగిది దుశ్చారిత్రముల్ సాగునే?

ఆ)	ఆ కంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా
లేకున్నం గడు నంగలార్చెదవుమేలే ? లెస్స!శాంతుండవే!
నీకంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులుఁ గంద భోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్

**5. అపరిచిత పద్యం.** **5 1 = 5 M**

అ) సద్గోష్ఠి సిరియు నొసగును
సద్గోష్ఠియె కీర్తి బెంచు, సంతుష్టియు నా
సద్గోష్ఠియె యొనగూర్చును ,
సద్గోష్ఠియె పాపములను చఱచు కుమారా!

**ప్రశ్నలు.**

అ) సద్గోష్ఠి దేన్ని ఇస్తుంది?

ఆ) కీర్తిని పెంచేది ఏది?

ఇ) పాపములను పొగొట్టేది ఏది?

ఈ) ఈ పద్యానికి శీర్షికను సూచించండి.

ఉ) ఈ పద్యం ఏ శతకంలోనిది.

×

**6. అపరిచిత గద్యం – ప్రశ్నలు.** **5 1 = 5 M**

విద్యారణ్యుల వారి ఆశీర్వాదంతో సంగమ వంశరాజులు విజయనగర సామ్రాజ్యాన్ని క్రీ.శ 1335లో స్థాపించారు. వీరు కళలను పోషిస్తూ. కవులను ఆదరిస్తూ, ఆశ్రితులకు అగ్రహారాలు ఇస్తూ క్రీ.శ 1485 దాకా పాలించారు. ఈ వంశంలోని కడపటి రాజులు అతి దుర్బలులై అవినీతి పరులుగా మారినందువల్ల వీరి కొలువులోనే ఉన్న దండనాయకుడు సాళువ నరసింహరాయలు సామ్రాజ్యాన్ని సంరక్షించడానికి క్రీ.శ 1485 లో అధికారాన్ని హస్తగతం చేసుకుని వజ్ర సింహాసనాన్ని అధిష్ఠించాడు. ఇతడు తాళ్ళపాక అన్నమయ్యగారిని సత్కరించి సంకీర్తనలను ప్రోత్సహించాడు. పిల్లలమఱ్ఱి పినవీరయ్యను పోషించి కృతి పుచ్చుకున్నాడు.

**ప్రశ్నలు**

అ) సంగమరాజులు ఎవరి ప్రోత్సాహంతో ఎప్పుడు , ఏ రాజ్యం స్థాపించాడు ?

ఆ) సంగమ వంశరాజులు పాలించిన సామ్రాజ్యం ఏది?

ఇ) సాళువ నరసింహరాయలు ఎవరు? ఎప్పుడు అతడు విజయనగర సామ్రాజ్య పాలకుడయ్యాడు?

ఈ) పిల్లలమఱ్ఱి పినవీరయ్యను పోషించిన ప్రభువు ఎవరు?

ఉ) సంకీర్తినాచార్యుడు అన్నమయ్యకు ఏ రాజు ప్రోత్సాహం లభించింది?

**7. ఈ క్రింది వాక్యాలు ఏ కాండలోనివో వ్రాయుము. 5 1 = 5 M**

అ) లక్ష్మణ హనుమంతులతో కూడి శ్రీరాముడు సుగ్రీవుని వద్దకు వచ్చాడు.

ఆ) కైకేయి స్వయంగా తెచ్చిన నారచీరలను సీతారాములు ధరించారు.

ఇ) శ్రీరాముని ఆదేశం మేరకు లక్ష్మణుడు విభీషణుడ్ని లంకా రాజుగా పట్టాభిషిక్తుడ్ని చేశాడు.

ఈ) రామలక్ష్మణులు విశ్వామిత్రయాగాన్ని రక్షించారు.

ఉ) అరణ్యంలో సీతను వెదుకుతూ వెళ్తున్న రామలక్ష్మణులకు జటాయువు కనిపించాడు.

**III. వ్యక్తీకరణ – సృజనాత్మకత. 9 2 = 18 M**

8) బోయిభీమన్న కవి పరిచయం

9. పులికంటి కృష్ణారెడ్డి కవి పరిచయం

10. పీఠిక ప్రక్రియ

11. వచనకవిత ప్రక్రియ.

12. గోరంతదీపం కథానిక ద్వారా మీరు గ్రహించిన ముఖ్యమైన ఐదు విషయాలు రాయండి.

13. "కాలం చాలా విలువైంది" ఎందుకు?

14. శ్రీరాముని పాత్ర స్వభావం

15. విభీషణుడు పాత్ర స్వభావం ×

16. హముమంతుడు పాత్ర స్వభావం

**ఈ క్రింది ప్రశ్నలకు 10 వాక్యములకు మించకుండా సమాధానాలు రాయుము.**

**4 5 = 20M**

17. శివాజీ వ్యక్తిత్వం

లేదా

మాణిక్యవీణ కవితా సారాంశం రాయండి.

18. "పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు " దీన్ని సమర్థిస్తూ రాయండి.

లేదా

చిత్రగ్రీవం గురించి మీ సొంతమాటల్లో రాయండి.

19. రామాయణ ప్రాశస్త్యమును గురించి రాయండి.

లేదా

లంకాదహన వృత్తాంతాన్ని వివరించండి

20. స్త్రీలను గౌరవించాలని తెలుపుతూ కొన్ని నినాదాలు రాయండి.

లేదా

'అమ్మఒడి ' పథకం గురించి వ్యాసమును రాయండి.